# తెలుగు భాషా దినోత్సవం

# ది.29, ఆగస్టు, 2024

## గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా

### నివేదిక

కాకరపర్తి భావనారాయణ కళాశాల (స్వయం ప్రతిపత్తి) తెలుగు శాఖ మరియు తెలుగు సంపదల సంయుక్త నిర్వహణలో ది.29.08.2024న తెలుగు భాషా దినోత్సవం నిర్వహించడమైంది. తెలుగు అధ్యాపకులు డాక్టర్ జే.వి.చలపతిరావు గారు సభకు ఆహ్వానం పలికారు. ఈ సభకు వచ్చిన ప్రముఖులు మొదటగా తెలుగు తల్లి, గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పూలదండలు వేశారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినిలు 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' ప్రార్థనాగీతాన్ని ఆలపించారు సభాధ్యక్షులుగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.ఎల్ రమేష్ గారు వ్యవహరించారు.

విశిష్ట అతిథిగా విచ్చేసిన మన కళాశాల కార్యదర్శి మరియు వ్యవహర్త డాక్టర్ టి.శ్రీనివాసు గారు తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడం తెలుగు వారందరికీ గర్వకారణం అన్నారు. డాక్టర్ కప్పగంతు రామకృష్ణ గారు రూపొందించిన "సాహితీ దైనందిని క్యాలెండర్" ను డాక్టర్ టి. శ్రీనివాస్ గారు ఆవిష్కరించారు.

ఈ సభకి అతిథిగా వచ్చిన తెలుగు సంపద ప్రధాన సలహాదారు డాక్టర్ మూర్తి రేమిళ్ళ గారు ప్రతి విద్యార్థి అమ్మ భాషను గౌరవించాలన్నారు. ఈ తరం అమ్మానాన్నలని వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ భాషలో చదువుకున్న, ఏ దేశంలో ఉద్యోగం చేసిన అమ్మ భాషను మర్చిపోవద్దని విద్యార్థులకు తెలిపారు. ఉత్తమ సాహిత్యాన్ని చదవటం, వినటం చేయమన్నారు.

మరో అతిధి డాక్టర్  వాడ్రేవు సుందర రావు గారు గిడుగు రామ్మూర్తి జీవన రేఖల్ని గురించి ప్రస్తావించారు. పరిపాలనాధికారి డాక్టర్ వి. నారాయణ రావు గారు దేశంలో హిందీ తర్వాత అత్యధికులు మాట్లాడే భాష తెలుగు అని కొనియాడారు. తెలుగును విస్మరిస్తే భవిష్యత్తులో యువత భవిత నిర్వీర్యమైపోతుందన్నారు.

ప్రధాన వక్తగా విచ్చేసిన ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి గారు మాతృభాషలోనే వ్యక్తిత్వ వికాసం జరుగుతుందన్నారు. కావ్య భాషలో కానీ, వ్యవహారిక భాషలో కానీ సృజనాత్మక రచనలు వెలువడవచ్చు. పక్షులు జంతువులు తమ తమ మాతృభాషలోనే అవి మాట్లాడతాయి అన్నారు. కాబట్టి మనం మన మాతృభాషను నిర్లక్ష్యం చేయకూడదు అన్నారు.

రాయప్రోలు సుబ్బారావు, తుమ్మల సీతారామమూర్తి వారి ప్రసిద్ధ పద్యాలను ఆలపించారు. మాతృభాష ద్వారా సంస్కారాలు అలవాడతాయి, దైవభక్తి దేశభక్తి కలుగుతుంది మానవీయ సంబంధాలు, కుటుంబ సంబంధాలు మెరుగుపడతాయి. ఆత్మగౌరవం ఏకతా భావన, సాంస్కృతిక బంధాలు మాతృభాష ద్వారా బలపడతాయని తెలిపారు. కన్నతల్లిని మర్చిపోవద్దని పిలుపునిచ్చారు. చివరగా వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ఈ సభకు తెలుగు విభాగం నుండి డాక్టర్ కప్పగంతు రామకృష్ణ (వైస్ ప్రిన్సిపాల్ ), సీనియర్ అధ్యాపకులు డాక్టర్ జె వి చలపతిరావు గారు, డాక్టర్ నాగరాజు గొడవర్తి గారు (శాఖ అధ్యక్షులు) అధ్యాపకులు డాక్టర్ వెన్నపూస పవన్ కుమార్ రెడ్డి గారు మరియు మొదటి సంవత్సరంవిద్యార్థులు పాల్గొన్నారు.

**[Photos Gallery]**
















GPS Map Camera
Vijayawada, Andhra Pradesh, India
9-42-104, Kummaripalem, Vinchipeta, Vijayawada, Andhra Pradesh 520001, India
Lat 16.523571°
Long 80.612343°
29/08/24 01:10 PM GMT +05:30
Google






GPS Map Camera
Vijayawada, Andhra Pradesh, India
22-15-88/102, Satyanarayana Puram, Kothapet, Vinchipeta, Vijayawada, Andhra Pradesh 520001, India
Lat 16.52355°
Long 80.612354°
29/08/24 11:45 AM GMT +05:30
Google







## News Paper Clippings



# తెలుగు భాషా పితామహుడు గిడుగు

## జయంతి కార్యక్రమాల్లో వక్తలు

రఘునందన్‌కు పురస్కారం



మాట్లాడుతున్న కసిరెడ్డి వెంకటరెడ్డి

## మాతృ భాషతో విజ్ఞాన శాస్త్రాల వికాసం

విజయవాడ, ఆగస్టు 29(ప్రభ న్యూస్) : మాతృభాషతోనే విజ్ఞ ఆన శాస్త్రాల వికాసం సాధ్యమని ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం, తెలుగు సంపద సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన ఆచార్య వెంకటరెడ్డి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషా వికాసానికి అద్భుతమైన సేవలందించారన్నారు. తెలుగు భాషను వ్యవహారిక భాషగా ముందుకు తీసుకు ఎళ్లటంలో ఆయన అనేకరకాలకృషి చేశారన్నారు. సాహితీవేత్త డాక్టర్ వాడ్రేవు సుందరరావు మాట్లాడుతూ తెలుగు భాషా వైభవం గురించి వివరించారు. తెలుగు భాష సాహిత్యం, నాటకం వంటి అంశాలపై ఆయన ప్రసంగించారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు ఉసిరిక ఉమామహేశ్వరరావు, తూనికుంట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ భాషా సంస్కృతుల పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలలో తెలుగు సంపద సంస్థ ప్రధాన సలహాదారు డాక్టర్ మూర్తి రేమిళ్ళ, లిపి గేమ్ ఇండియా ఉపాధ్యక్షురాలు అపర్ణ, హిందూహైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణ తదితరులు ప్రసంగించారు. విభాగాధిపతి డాక్టర్ నాగరాజు, అధ్యాపకులు డాక్టర్ జేవీ చలపతిరావు, డాక్టర్ పవన్‌కుమార్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.


ఈనాడు
epaper.eenadu.net

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

గిడుగు రామ్మూర్తి జీవిత విశేషాలను వినిపిస్తున్న విద్యార్థులు

తెలుగు ఉపాధ్యాయులు చలపతిరావు, నాగమణి, ప్రసన్నకుమారిలను సత్కరించిన ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

ప్రసంగిస్తున్న వెంకటరెడ్డి

మూర్తి రేమెళ్లను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

Date : 30/08/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 06


సాక్షి

# మాతృభాషతోనే వ్యక్తిత్వ వికాసం

- ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు వెంకటరెడ్డి
- ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత

కూరపాటి హైస్కూల్‌లో....

లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు

నాడు అవమానించి.. నేడు

గంజాయి. బ్లేడ్ బ్యాచ్ ఆ


**కేబీఎన్ కళాశాలలో...**

**వన్‌టౌన్:** కేబీఎన్ కళాశాలలో జరిగిన మాతృభాషా దినోత్సవంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యుడు ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాశాల తెలుగు విభాగం, తెలుగు సంపద సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాతృభాష అంశంలో గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన భాషా వికాస కార్యక్రమాన్ని ఆయన అభివర్ణించారు. సాహితీవేత్త వాడ్రేవు సుందరరావు, కళాశాల అధ్యక్ష కార్యదర్శులు ఉసిరిక ఉమామహేశ్వరరావు, తూనుకుంట్ల శ్రీనివాసులు, తెలుగు సంపద సంస్థ ప్రధాన సలహాదారు డాక్టర్ రేమిళ్ల మూర్తి, లిపి గేమ్ ఇండియా ఉపాధ్యక్షురాలు అపర్ణ, హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి. నారాయణరావు, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి.ఎం. రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ, తదితరులు ప్రసంగించారు. మాతృభాషా విభాగాధిపతి డాక్టర్ నాగరాజు, అధ్యాపకులు డాక్టర్ జె.వి. చలపతిరావు, డాక్టర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

కేబీఎన్ కళాశాలలో..

● విద్యాధరపురంలోని దళవాయి సుబ్బరామయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం, జాతీయ అంతరిక్ష వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు జరిగాయి. ముఖ్య అతిథి ఇస్రో సీనియర్ సైంటిస్టు డాక్టర్ రేమిళ్ల మూర్తి పాల్గొని గిడుగు రామ్మూర్తి సేవలను గుర్తుచేసుకుని విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. తెలుగు వెలుగుల చిత్రపటాల ప్రదర్శనను అతిథులు తిలకించారు. తొలుత తెలుగుతల్లి, గిడుగు రామ్మూర్తి పంతులు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులు సమర్పించారు. విజేతలకు బహుమతులు పంచారు. డాక్టర్ మూర్తిని దుశ్శాలువాతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు మాతంగి కోటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, పాటలు, పద్యాలు, రూపకాలు, సందేశాలను వినిపించారు.

● కూరపాటి పాఠశాలలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ గానుగుల యుగంధరాచార్య గిడుగు రామ్మూర్తి చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి, పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు. కార్యదర్శి కూరపాటి లక్ష్మీనారాయణరావు పిల్లలకు మిఠాయిలు పంచారు.






# కాకరపర్తి భావనారాయణ కళాశాల (స్వయం ప్రతిపత్తి)

## తెలుగు సంపద

సంయుక్త నిర్వహణలో

## తెలుగు భాషా దినోత్సవం (29.08.2024)

### సభా కార్యక్రమం

| | |
|---|---|
| 10.30 – 10.35 | - సభకు ఆహ్వానం – డాక్టర్ జె.వి. చలపతి రావు |
| 10.35 – 10.40 | - తెలుగు తల్లి, గిడుగు చిత్రపటాలకు పుష్పాంజలి |
| 10.40 – 10.45 | - ప్రార్ధన – మా తెలుగు తల్లికి |
| 10.45 – 11.00 | - గిడుగు జీవన రేఖా చిత్రం – శ్రీ వాడ్రేవు సుందర్రావు |
| 11.00 – 11.10 | - శ్రీ కృష్ణ దేవరాయల ఏకపాత్రాభినయం – డిగ్రీవిద్యార్థి ప్రజాపతి |
| 11.10 – 11.20 | - వేదిక మీదకు అతిథుల ఆహ్వానం – 1. శ్రీ పి.ఎల్.రమేష్ గారు<br>2.ఆచార్య కసిరెడ్డి వేంకట రెడ్డి 3. డాక్టర్ టి.శ్రీనివాసు<br>4. డాక్టర్ మూర్తి రేమిళ్ళ 5. డాక్టర్ వాడ్రేవు సుందర్రావు<br>6. కుమారి అపర్ణ 7. డాక్టర్ వి.నారాయణరావు<br>8. డాక్టర్ జి.నాగరాజు |
| 11.20 – 11.25 | అధ్యకుని తొలి పలుకులు |
| 11.25 – 11.30 | డాక్టర్ వి.నారాయణరావు గారి ప్రసంగం |
| 11.30 – 11.35 | సాహితీ దైనందిని ఆవిష్కరణ |
| 11.35 – 11.40 | డాక్టర్ టి. శ్రీనివాసు గారి ప్రసంగం |
| 11.40 – 11.45 | డాక్టర్ జి.నాగరాజు గారి ప్రసంగం |
| 11.45 – 12.00 | డాక్టర్ మూర్తి రేమిళ్ళ ప్రసంగం |
| 12.00 – 12.10 | కుమారి అపర్ణ ప్రసంగం |
| 12.10 – 12.40 | ఆచార్య కసిరెడ్డి వేంకటరెడ్డి గారి ప్రసంగం |
| 12.40 – 12.45 | వందన సమర్పణ |